# మెదక్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ విజయం

**9,238 ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిపై గెలుపు**

*మెదక్, డిసెంబర్ 3(నమస్తే తెలంగాణ): మెదక్ నియోజకవర్గ అసెంబ్లీకి బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు సాగింది. ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నికల ఓట్ల లెక్కింపులో తొలి ఆరు రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ ఆధిక్యంలో ఉండగా ఏడో రౌండ్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి 370 ఓట్లతో లీడ్‌లోకి వచ్చింది. ఆ తర్వాత 14వ రౌండ్ వరకు కాంగ్రెస్ అధిక్యంలో ఉంది. 16, 17వ రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 1988 ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత కాంగ్రెస్‌కు 18, 19, 20 రౌండ్లలో అధిక్యం రావడంతో 9,238 ఓట్ల మెజార్టీతో రోహిత్ గెలుపొందారు. మెదక్ నియోజకవర్గంలో మొత్తం 18,86,946 ఓట్లు పోలవగా, బీఆర్ఎస్‌కు 76,969 ఓట్లు, కాంగ్రెస్‌కు 87,126 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 13,657 ఓట్లు రాగా, బీఎస్పీకి 1,112 ఓట్లు వచ్చాయి. నోటాకు 1,860 ఓట్లు పోలు కాగా, 83 ఓట్లు చెల్లనివి. పోస్టల్ బ్యాలెట్‌లో బీఆర్ఎస్‌కు 334 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 1,253 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 305 ఓట్లు పోలయ్యాయి.*

| రౌండ్స్ | బీఆర్ఎస్ | కాంగ్రెస్ | బీజేపీ | లీడ్ | మెజార్టీ |
|---|---|---|---|---|---|
| 1 | 3725 | 5136 | 213 | | 1411 (కాంగ్రెస్) |
| 2 | 3268 | 3835 | 406 | 567 (కాంగ్రెస్) | 1978 (కాంగ్రెస్) |
| 3 | 3731 | 5101 | 433 | 1370 (కాంగ్రెస్) | 3348 (కాంగ్రెస్) |
| 4 | 3504 | 4022 | 504 | 518 (కాంగ్రెస్) | 3866 (కాంగ్రెస్) |
| 5 | 3137 | 4203 | 546 | 1066 (కాంగ్రెస్) | 4932 (కాంగ్రెస్) |
| 6 | 4188 | 4674 | 1313 | 486 (కాంగ్రెస్) | 5418 (కాంగ్రెస్) |
| 7 | 3863 | 3493 | 1364 | 370 (బీఆర్ఎస్) | 5048 (కాంగ్రెస్) |
| 8 | 4279 | 2917 | 998 | 1362 (బీఆర్ఎస్) | 3686 (కాంగ్రెస్) |
| 9 | 3998 | 4196 | 554 | 198(కాంగ్రెస్) | 3884 (కాంగ్రెస్) |
| 10 | 3678 | 5280 | 1060 | 1602 (కాంగ్రెస్) | 5480 (కాంగ్రెస్) |
| 11 | 3466 | 4618 | 1410 | 1152 (కాంగ్రెస్) | 6638 (కాంగ్రెస్) |
| 12 | 4025 | 4752 | 857 | 727 (కాంగ్రెస్) | 7365 (కాంగ్రెస్) |
| 13 | 3874 | 3890 | 359 | 16 (కాంగ్రెస్) | 7381 (కాంగ్రెస్) |
| 14 | 3778 | 4948 | 341 | 1170 (కాంగ్రెస్) | 8551 (కాంగ్రెస్) |
| 15 | 4101 | 5212 | 481 | 1111 (కాంగ్రెస్) | 9662 (కాంగ్రెస్) |
| 16 | 4920 | 3925 | 646 | 995 (బీఆర్ఎస్) | 8667 (కాంగ్రెస్) |
| 17 | 4457 | 3494 | 815 | 963 (బీఆర్ఎస్) | 7704 (కాంగ్రెస్) |
| 18 | 3634 | 4203 | 431 | 669 (కాంగ్రెస్) | 8373 (కాంగ్రెస్) |
| 19 | 4450 | 4978 | 402 | 528 (కాంగ్రెస్) | 8901 (కాంగ్రెస్) |
| 20 | 2559 | 2996 | 239 | 437(కాంగ్రెస్) | 9338 (కాంగ్రెస్) |

# హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతా

- ప్రజల విశ్వాసాన్ని కాపాడుకునేందుకు కృషి చేస్తా
- హుస్నాబాద్ అసెంబ్లీ ఎన్నికల విజేత పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, డిసెంబర్ 3: తనపై నమ్మకంతో గెలిపించిన హుస్నాబాద్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతానని హుస్నాబాద్ నియోజకర్గ అసెంబ్లీ ఎన్నికల విజేత పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం సిద్దిపేటలోని ఎన్నికల కౌంటింగ్ సెంటర్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తానన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రానికి మెడికల్ కళాశాల మంజూరుతోపాటు ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దడం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయించి ప్రతి ఎకరాకు నీళ్లందించేందుకు కృషి చేస్తానన్నారు. ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి అదనంగా ఈ ప్రాంతానికి విద్యాసంస్థలను మంజూరు చేయిస్తానని చెప్పారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను హుస్నాబాద్ నియోజకవర్గంలో పక్కాగా అమలు చేస్తానని, ప్రజల విశ్వాసాన్ని వమ్ముచేయనన్నారు. తనపై నమ్మకంతో గెలిపించిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్ గెలుపు

- పోస్టల్ బ్యాలెట్లతో కలిపి 19,344 ఓట్ల మెజార్టీ
- బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు 81,219 ఓట్లు



హుస్నాబాద్, డిసెంబర్ 3: హుస్నాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపొందారు. ఆదివారం సిద్దిపేటలోని ఇందూరు ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఓట్ల లెక్కింపులో పొన్నం ప్రభాకర్ విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్‌కు 81,219 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు 99,769 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్లతో కలిపి పొన్నం ప్రభాకర్ 19,344ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు అధికారులు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ మొదటి రౌండ్ నుంచి ఆధిక్యం కనబర్చారు. మొత్తం 14టేబుళ్లలో 22 రౌండ్లలో లెక్కింపు జరిగింది. 9వ రౌండ్, 17వ రౌండ్‌లో సతీశ్‌కుమార్‌కు ఆధిక్యం దక్కింది. మొదటి రౌండ్‌లో 512ఓట్ల మెజార్టీ సాధించిన పొన్నం చివరి 22వ రౌండ్‌లో 1,444 ఓట్ల మెజార్టీ సాధించారు. 10వ రౌండ్‌లో అత్యధికంగా 1,598 ఓట్లు పొందారు. ఉదయం 8గంటలకు ప్రారంభమైన కౌంటింగ్‌లో మొదట పోస్టల్ బ్యాలెట్లను లెక్కించారు. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థికి 1,186ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థికి 320, బీజేపీ అభ్యర్థికి 110, బీఎస్పీ అభ్యర్థికి 32ఓట్లు వచ్చాయి.

**రౌండ్ల వారీగా ప్రధాన అభ్యర్థులకు వచ్చిన ఓట్లు, ఆధిక్యం వివరాలు..**

| రౌండ్ | బీఆర్ఎస్ | కాంగ్రెస్ | బీజేపీ | బీఎస్పీ | ఆధిక్యం |
|---|---|---|---|---|---|
| 1 | 4892 | 5404 | 547 | 102 | 512 (కాంగ్రెస్) |
| 2 | 4490 | 5484 | 462 | 82 | 994 (కాంగ్రెస్) |
| 3 | 3678 | 4422 | 276 | 89 | 744 (కాంగ్రెస్) |
| 4 | 3529 | 4649 | 279 | 214 | 1120 (కాంగ్రెస్) |
| 5 | 3244 | 3698 | 224 | 154 | 454 (కాంగ్రెస్) |
| 6 | 3598 | 4562 | 292 | 164 | 964 (కాంగ్రెస్) |
| 7 | 3774 | 3853 | 467 | 186 | 79 (కాంగ్రెస్) |
| 8 | 3613 | 4981 | 403 | 136 | 1368 (కాంగ్రెస్) |
| 9 | 3419 | 3377 | 393 | 136 | 42 (బీఆర్ఎస్) |
| 10 | 3462 | 5060 | 553 | 136 | 1598 (కాంగ్రెస్) |
| 11 | 3297 | 4553 | 435 | 127 | 1256 (కాంగ్రెస్) |
| 12 | 3760 | 4922 | 408 | 41 | 1162 (కాంగ్రెస్) |
| 13 | 3221 | 4022 | 382 | 86 | 801 (కాంగ్రెస్) |
| 14 | 3464 | 3969 | 435 | 88 | 505 (కాంగ్రెస్) |
| 15 | 3929 | 5134 | 495 | 169 | 1205 (కాంగ్రెస్) |
| 16 | 3722 | 4705 | 283 | 107 | 983 (కాంగ్రెస్) |
| 17 | 4383 | 4273 | 289 | 82 | 110 (బీఆర్ఎస్) |
| 18 | 3638 | 4583 | 295 | 73 | 945 (కాంగ్రెస్) |
| 19 | 3719 | 4464 | 491 | 85 | 745 (కాంగ్రెస్) |
| 20 | 3869 | 4976 | 254 | 125 | 1107 (కాంగ్రెస్) |
| 21 | 4131 | 4775 | 261 | 98 | 644 (కాంగ్రెస్) |
| 22 | 2459 | 3903 | 304 | 82 | 1444 (కాంగ్రెస్) |
| పోస్టల్ బ్యాలెట్ లీడ్ | | | | | |
| 1. | 320 | 1186 | 110 | 32 | 866 (కాంగ్రెస్) |

# పేటలో శ్రీకాంతాచారికి నివాళి

పెద్దశంకరంపేట, డిసెంబర్ 3: మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని ఆదివారం పెద్దశంకరంపేట పట్టణంలో నిర్వహించారు. పేటలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బాయికాడి నర్సింహులు, ప్రధాన కార్యదర్శి కాజిపల్లి సంతోశ్, మండల ఉపాధ్యక్షుడు బాయికాడి రాములు, బాధ్యులు నాగరాజు, చంద్రశేఖర్, శ్రీనివాస్, గిరి, రాజు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యగుట్ట మల్లన్నకు భక్తుల పూజలు

మెదక్ రూరల్, డిసెంబర్ 3: మెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి శివారులోని కొయ్యగుట్టపై కొలువుదీరిన మల్లికార్జున స్వామి ఆలయంలో కార్తికమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలయ పూజారి మల్లన్న ఆధ్వర్యంలో స్వామి వారికి వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

# టీవీలకే అతుక్కుపోయిన జనం

రామాయంపేట, డిసెంబర్ 3: శాసనసభ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడడంతో జనాలు టీవీలకే అతుక్కుపోయారు. ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఫలితాల కోసం టీవీలను వీక్షించారు. రామాయంపేట పట్టణం, మండల వ్యాప్తంగా ఎక్కడ చూసినా ప్రజలు ఇంటికే పరిమితమయ్యారు. పట్టణంతో పాటు పలు గ్రామాల్లో ఫంక్షన్ హాళ్లు, హోటళ్లలో సైతం టీవీల ముందే ప్రజలు కూర్చుని అసెంబ్లీ ఫలితాలను వీక్షించారు. ఫలితాలు చూస్తున్నంతసేపు టెన్షన్ వాతావరణం నెలకొంది.

## హుస్నాబాద్ నియోజకవర్గంలో అభ్యర్థులు సాధించిన ఓట్ల వివరాలు..

హుస్నాబాద్, డిసెంబర్ 3: హుస్నాబాద్ నియోజకవర్గంలో మొత్తం 19మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో ఆయా అభ్యర్థులు సాధించిన ఓట్ల వివరాలు.

| క్ర. | అభ్యర్థి పేరు | పార్టీ | వచ్చిన ఓట్లు |
|---|---|---|---|
| 1 | పెద్దోల్ల శ్రీనివాస్ | బీఎస్పీ | 2662 |
| 2 | పొన్నం ప్రభాకర్ | కాంగ్రెస్ | 99769 |
| 3 | బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి | బీజేపీ | 8228 |
| 4 | వొడితెల సతీశ్‌కుమార్ | బీఆర్ఎస్ | 81291 |
| 5 | దుంబాల పరశురాములు | జై స్వరాజ్ పార్టీ | 655 |
| 6 | బొత్త నాగభూషణం | ఇండియా ప్రజాబంధు పార్టీ | 538 |
| 7 | బొల్లి సుభాష్ | తెలంగాణ ద్రవిడ ప్రజల పార్టీ | 441 |
| 8 | బోయిని సదన్‌మహరాజ్ | ధర్మ సమాజ్ పార్టీ | 478 |
| 9 | లంకసిరి రాజ్‌కుమార్ | నేషనల్ నవక్రాంతి పార్టీ | 168 |
| 10 | వడ్లకొండ రవికుమార్‌రెడ్డి | భారత చైతన్య యుజన పార్టీ | 163 |
| 11 | సందీప్ కొంగంటి | విద్యార్థుల రాజకీయ పార్టీ | 171 |
| 12 | సుంకరి వెంకటస్వామి | పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా | 370 |
| 13 | అనిల్‌రెడ్డి కందాల | ఇండిపెండెంట్ | 804 |
| 14 | కామాద్రి మురళి | ఇండిపెండెంట్ | 454 |
| 15 | కేశవేని సమ్మయ్య | ఇండిపెండెంట్ | 1304 |
| 16 | గద్ద సతీశ్ | ఇండిపెండెంట్ | 5097 |
| 17 | దేవసాని తిరుపతిరెడ్డి | ఇండిపెండెంట్ | 431 |
| 18 | పచ్చిమట్ల రవీందర్ | ఇండిపెండెంట్ | 435 |
| 19 | మారటి మణిదీప్ | ఇండిపెండెంట్ | 341 |
| | | నోటా | 1217 |
| | | మొత్తం | 2,05,17 |

# ప్రజా తీర్పును గౌరవిస్తున్నా..

- ఓటు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు
- భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- హుస్నాబాద్ ఎన్నికల్లో గెలుపొందిన పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు
- బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్



సిద్దిపేట కౌంటింగ్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో మాట్లాడుతున్న వొడితెల సతీశ్‌కుమార్

హుస్నాబాద్, డిసెంబర్ 3: నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును మనస్ఫూర్తిగా గౌరవిస్తున్నానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. ఆదివారం సిద్దిపేటలోని ఇందూరు ఇంజినీరింగ్ కళాశాలలో కౌంటింగ్ పూర్తయిన తర్వాత విలేకరులతో మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల సహకారంతో రెండుసార్లు విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామిని అయ్యానని, ఈసారి ఎన్నికల్లో ప్రజలు తనకు సంపూర్ణ మెజార్టీ ఇవ్వలేకపోయారన్నారు. అయినా తనపై నమ్మకంతో నియోజకవర్గంలో 81వేలకు పైగా ఓటర్లు తమ ఓటును వేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. తన గెలుపు కోసం కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు రుణపడి ఉంటానన్నారు. గడిచిన పదేండ్లలో సీఎం కేసీఆర్, మంత్రుల సహకారంతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని చెప్పారు. తన గెలుపునకు పార్టీ శ్రేణులు, అభిమానులు శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు నిరాశకు లోనుకావాల్సిన పనిలేదని, ఎప్పుడూ వారందరికీ అండగా ఉంటారని ధీమా కల్పించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఓటమికి గల కారణాలపై త్వరలోనే సమీక్షిస్తామన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన పొన్నం ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి, ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడానికి పొన్నం కృషి చేస్తారని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. పదేండ్ల పాటు తనకు సహకరించిన ప్రజలకు, అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.